# పత్రికా ప్రకటన

ద్రావిడ విశ్వవిద్యాలయం ఆడిటోరియం ఎదుట మంగళవారం సాయంత్రం వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య సిహెచ్.ఎ.రాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జాతీయ స్థాయిలో పచ్చదనం పరిశుభ్రతలో దేశంలోని వర్శిటీల్లో 9వ స్థానం దక్కించుకుందని, ఆ ర్యాంకును పై స్థాయికి తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పచ్చదనంతోనే మానవాళీ మనుగడ సాధ్యమవుతుందని, వీలైనన్ని మొక్కలను నాటేందుకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్‌కుమార్‌రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


REDMI NOTE 8 PRO
AI QUAD CAMERA


REDMI NOTE 8 PRO
AI QUAD CAMERA


REDMI NOTE 8 PRO
AI QUAD CAMERA